بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 23

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly **BADAR** Qadian TELUGU

వార్షిక చందా 300/-రూ॥

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

07 జుల్ ఖాయిదా 1437 హి.ఖ, 11 జహూర్ 1395, హి.శ, 11 ఆగస్టు 2016


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**కష్టాలు, కన్నీళ్ళు ఎదుర్కొను వారు దుర దృష్టవంతులని భావించకుము. అలా కానే కాదు. అల్లాహ్ తాలా అతనిని ప్రేమిస్తున్నాడు. ఔషధమును వాడుటకు ముందు కోసుకోవడం, గాయమవడం తప్పక అనివార్యమగును. కష్టాల సమయములోనే దు:ఆల చిత్ర, విచిత్ర ఫలితములు, ప్రభావములు బహిర్గత మవుతాయి. సత్యమేమనగా మన అల్లాహ్ తాలా దు:ఆల ఆమోదంతోనే గుర్తించబడుతాడు.**

**ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"అల్లాహ్ తఆలా కోరుకున్నచో మానవున్ని ఒకే స్థితిలో స్థిరపర్చ గలడు. కాని మానవునిపై వచ్చు ఉచ్చ, నీచ స్థితుల కారణాల వలన ఒకే స్థితిలో స్థిరపర్చలేదు. అందులోని స్థితులలో ఒకటి కష్టములు, దుఃఖాల స్థితి. ఈ విభిన్న పరిస్థితులలో, మార్పులు చెందు సమయాలలోనే అల్లాహ్ తాలా యొక్క చిత్ర విత్రమైన శక్తులు బహిర్గతమవుతాయి........

ఎవరైతే ఈ ప్రపంచములో కష్టములు, దుఃఖాలను చవి చూడరో వారు తమను తాము చాలా అదృష్టవంతులుగా భావించుకొందురు. కాని వారు అల్లాహ్ తాలా యొక్క అనేక శక్తులను గూర్చి, అద్భుతాలను గూర్చి అవగాహన లేమితో, అజ్ఞానంలో ఉందురు. అందుకు ఉదాహరణ ఏమనగా ప్రతి రోజు పాఠశాలలో ఒక నిర్దిష్ఠ సమయం వరకు విద్యను అభ్యసించడంతో పాటు కొంత సమయం వ్యాయామంనకు ప్రత్యేకంగా కేటాయించాలని సూచించడం జరుగుతుంది. ఈ వ్యాయామం, కసరత్తులు నేర్పించు ఉపాధ్యాయులు పిల్లలను ఏదేని పోరాటాలకు సిద్దము చేయాలనే లక్ష్యంతో పని చేయరు. అంతేగాకా వారు సమయాన్ని వృధా చేయుటకు ప్రయత్నించడం లేదు. మరియు పిల్లల దృష్టిని కేవలం ఆటల వైపు మళ్లించాలనే ఉద్దేశము కూడ వారికి ఉండదు. వాస్తవము ఏమనగా కండరాల్లు కదలికలను కోరుకుంటాయి, ఒక వేళ ఆ కండరాల్లు కదలికలు లేకుండా ఉన్నచో అవి వాటి శక్తి, సామార్థ్యములను కోల్పోవును. అందుకే వాటి శక్తి సామార్థ్యములను స్థిరంగా ఉంచుటకు వ్యాయామం చేయించుతారు. చూడడానికి వ్యాయామం చేసినచో కండరాలకు బాధ, కొంచం అలసట కల్గును. అయినను అవియే చివరికి ఆరోగ్యమునకు, ఎదుగుదలకు మూలమగును. అదే విధముగా మన స్వభావం కూడ పరిపూర్ణం చెందడం కొరకు కొద్దిగా బాధలను కోరుకుంటుంది. అందువలనే మానవుడు కొన్ని సందర్భాలలో కష్టాలను కూడ అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం మరియు ఉపకారముల వలనే అనుభవించడం జరుగుతుంది. తద్వారా అతనిలో దైవాకాంక్ష, సహనశీలతల శక్తులు పటిష్టమవుతాయి. అల్లాహ్ తాలా పై విశ్వాసం లేని వ్యక్తికి కొద్దిగా కష్టములు ఎదురైనను త్వరగా ఆవేదన చెందును, అత్మహత్యలోనే తనకు సుఖం ఉన్నదని భావించుకొనును. కాని మానవుని పరిపూర్ణత, అభ్యాసం ఇలాంటి చిన్న, చిన్న కష్టాలను కోరుకుంటుంది. తద్వారా మానవునికి దేవునిపై పూర్తిగా భక్తి భావన ఏర్పడుతుంది.

అల్లాహ్ తాలా సర్వాధికారి. అయినను కష్టాలు, విభేదాలు ఎదుర్కొనని ఏ వ్యక్తిని చూసినను, వారు పూర్తిగా ప్రపంచ సాధనలో మునిగి పోయినట్లు మనకు కనిపించెదరు. వారు అల్లాహ్ తాలా వైపు చూడరు. పొరపాటున కూడ వారికి అల్లాహ్ తాలా గుర్తుకు రాడు. వారు తమ ఉన్నతమైన శక్తి, సామార్థ్యములను వృధా చేసుకొని కేవలం అత్యల్ప సామార్థ్యములపై సంతృప్తి చెందుతున్నారు. ఎందుకనగా వారికి ప్రపంచ సంపద, ధనం, ప్రాపంచిక కోరికలు ఇవ్వలేని ఆనందమును, సంతృప్తిని ఒకవేళ విశ్వాసం, విజ్ఞానపు శక్తులు వృద్ధి చెందినచో లభించి ఉండేవి. కాని విచారం ఏమిటనగా వారు కేవలం ఒక పసిపిల్లవాడి వలే చేతులు కాల్చే నిప్పును చేతభూని సంతోషిస్తున్నారు. కాని వారికి దాని వలన కల్గు మంట, నష్టములను గూర్చిన అవగాహన ఏమియు లేదు. కాని అల్లాహ్‌పై విశ్వాసం, నమ్మకం గల వారిపై అతని అనుగ్రహములను పొందుటకు, వారిని ఇహ పరలోక సిరి సంపదలతో సత్కరించుటకు వారిపై కష్టాలు వచ్చును.

మాకు ఏ కష్టాలు రాలేదని తెలుపువారు దురదృష్టవంతులు. వారు గౌరవ ప్రదమైన జీవితమును పొంది కూడ జంతువుల వలే జీవితమును గడుపుదురు. వారికి నాలుకలున్నను వారు సత్యమును మాట్లాడలేరు. దేవుని స్తోత్రములు వారి నాలుకలపై ఉచ్చరింపబడవు. వారు కేవలం సరాదాలు, ఇతరులను హేళన చేస్తు ఆనందమును పొందు మాటలనే వారి నాలుకల ద్వారా ఉచ్చరింపజేసెదరు. వారికి కన్నులున్నను వారు ప్రకృతి అందాలను తిలకించరు. ఆ కన్నులను కేవలం చెడును చూచుటకే ఉపయోగించెదరు. అలాంటి పరిస్థితులలో వారికి వాస్తవమైన ఆనందము, సుఖము ఎక్కడి నుండి లభించును. కష్టాలు, కన్నీళ్ళు ఎదుర్కొను వారు దుర దృష్టవంతులని భావించకుము. అలా కానే కాదు. అల్లాహ్ తాలా అతనిని ప్రేమిస్తున్నాడు. ఔషధమును వాడుటకు ముందు కోసుకోవడం, గాయమవడం తప్పక అనివార్యమగును. మొత్తానికి మానవుని స్వభావంలో ఒక గుణం దాగియున్నది. ఆ గుణం ద్వారా ప్రపంచపు వాస్తవికత, ప్రపంచములో ఎదురయ్యే కష్టాలు, దుర్ఘటణలను గూర్చి అల్లాహ్ తాలా మానవునికి అవగాహన చేయదలచుకొన్నాడు. కష్టాల సమయంలోనే దు:ఆల చిత్ర, విచిత్ర ఫలితములు, ప్రభావములు బహిర్గత మవుతాయి. సత్యవేమనగా మన అల్లాహ్ తాలా దు:ఆల ఆవెూదంతోనే గుర్తించబడుతాడు".

*(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 146-147, నూతన ప్రచురణ)*


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**ఈ సభ సందర్భమున నేను మీకిచ్చుచున్న సందేశమేమనగా తమ జన్మోద్దేశమును గుర్తుంచుకొనుము. అనంతరం అల్లాహ్ తఆలా ప్రేమలో పెరుగుటకు, ధర్మబద్ధతలో ప్రగతి చెందుటకు కృషి చేయుము.**

**అల్లాహ్ తఆలాను ఆరాధించుట, ప్రార్థనల గొప్ప ప్రామాణికములను స్థాపించుటయే మానవుని జన్మోద్దేశము. ఈ ఆదేశము స్త్రీ, పురుషులిరువురికి, పది సంవత్సరములు దాటిన వారి పిల్లల కొరకు కూడ గలదు. సామూహిక నమాజ్‌కు ఏర్పాట్లు చేయగలరని పురుషులకు ఆదేశము గలదు. మస్జిదులకు వెళ్లి వాటిని జనావాసముగా మార్చి అతని శుభమును అన్వేషించగలరు. ఐదు పూటల నమాజ్ గురించి ఎలాంటి మినహాయింపు లేదు.**

**ప్రతి అహ్మదీ ఒక వైపు తమ ప్రార్థన ప్రామాణికములను పెంచుకొనుటకు ప్రయత్నించుచు వర్తమాన ఖలీఫాతో వ్యక్తిగత సంబంధమును ఏర్పాటు చేసుకోవలెను. విధేయత ప్రామాణికములను అత్యుత్తమ స్థాయికి చేర్చుటకు ప్రయత్నించవలెను, శ్రమించవలెను.**

**ఎం.టి.ఏ.లో ప్రసారమగుచున్న కార్యక్రమాలను తిలకించవలెనని నేను ప్రపంచవ్యాప్త అహ్మదీయులకు పదే పదే సూచించినాను. తల్లిదండ్రులు కూడ ఇటు వైపు శ్రద్ధ చూపవలెను. తమ సంతానమును కూడ ఎం.టి.ఏ.తో అనుసంధానించవలెను.**

## సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వార్షిక సభ ఆస్ట్రేలియా డిశంబర్ 2015 సందర్భమున ఇచ్చిన సందేశము

అహ్మదియ్య జమాఅత్ ఆస్ట్రేలియా తన 31వ వార్షిక సభ 25-27 డిశంబర్ 2015 తేదీలలో నిర్వహించెను. పురుషుల సభా ప్రాంగణము మస్జిద్ 'బైతుల్ హుదా' ఆవరణలో గల గోపురమును ఆనుకొని సిద్ధము చేయబడగా, భోజన ప్రాంగణము, పుస్తక శిబిరము, ప్రదర్శనశాల, సభ కొరకు ఇతర వివిధ స్టాల్లు మస్జిద్ 'బైతుల్ హుదా' ప్రక్కనున్న మైదానములో ఏర్పాటు చేయబడెను. ఈ సభలో ఆస్ట్రేలియాలోని సమస్త రాష్ట్రములతో పాటు కెనడా, న్యూజిల్యాండ్, సింగాపూర్, ఇంకా ఇతర అనేక దేశముల నుండి సుమారు రెండు వేల కంటే ఎక్కువ అతిథులు పాల్గొన్నారు. ఇదే విధముగా గౌ॥ ముబారక్ అహ్మద్ నజీర్ మిష్నరీ ఇంచార్జి కెనడా కూడ పాల్గొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సుమారు ఒక మిలియన్ కంటే అధిక ఆస్ట్రేలియా వాసులకు జమాఅత్ పరిచయం చేరినది. ఆస్ట్రేలియా ప్రధాన మంత్రితో సహా అనేక మంత్రులు, లోక్ సభ సభ్యులు, కౌన్సిలర్లు, వివిధ ధార్మిక, రాజకీయ సంస్థల నాయకులు జల్సా శుభాకాంక్షలు పంపినారు. సభ విజయవంతమగుటకు తమ ఆశీస్సులు పంపినారు. పూర్తి నివేదిక అల్‌ఫజల్ ఇంటర్నేషనల్ 11 మార్చి 2016లో చూడవచ్చును.

హుజూర్ పుర్‌నూర్ అయ్యదహుల్లాహు తఆలా జల్సా సాలానా ఆస్ట్రేలియా కొరకు తమ సందేశమును పంపినారు. ఇది బదర్ పాఠకులకు అందించబడుచున్నది. హుజూరె అన్వర్ సత్యోపదేశములను పాటించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కలిగించుగాక!

**ప్రియమైన అహ్మదియ్య జమాఅత్ ఆస్ట్రేలియా సభ్యులు!**

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు

అహ్మదియ్య జమాఅత్ ఆస్ట్రేలియా తన వార్షిక సభ (జల్సా సాలానా) నిర్వహించు అనుగ్రహము పొందుచున్నది. అల్‌హందులిల్లాహ్. తమరి ఈ సభను అల్లాహ్ తఆలా అన్ని విధాలా విజయవంతము చేయుగాక! దీని ఆధ్యాత్మిక శుభములతో ప్రయోజనము పొందుటకు అనుగ్రహించుగాక! ఈ సభ సందర్భమున నేను మీకిచ్చుచున్న సందేశమేమనగా తమ జన్మోద్దేశమును గుర్తుంచుకొనుము. అనంతరం అల్లాహ్ తఆలా ప్రేమలో పెరుగుటకు, ధర్మబద్ధతలో ప్రగతి చెందుటకు కృషి చేయుము. అల్లాహ్ తఆలాను ఆరాధించుట, ప్రార్థనల గొప్ప ప్రామాణికములను స్థాపించుటయే మానవుని జన్మోద్దేశము. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను.

وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاَطِيْعُوا الرَّسُوْلَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ

(అన్నూర్:57) అనగా నమాజ్ (ప్రార్థన) ను స్థాపించుము. దానము (జకాత్) చెల్లించుము. మీరు అనుగ్రహించబడుటకు ప్రవక్తకు విధేయులగుము. ఈ ఆదేశము స్త్రీ, పురుషులిరువురికి పది సంవత్సరములు దాటిన వారి పిల్లల కొరకు కూడ గలదు. సామూహిక నమాజ్‌కు ఏర్పాట్లు చేయగలరని పురుషులకు ఆదేశము గలదు. మస్జిదులకు వెళ్లి వాటిని జనావాసముగా మార్చి అతని శుభమును అన్వేషించగలరు. ఐదు పూటల నమాజ్ గురించి ఎలాంటి మినహాయింపు లేదు. కనుక బైఅత్ చేసిన ప్రతి వ్యక్తి ఈ ఆదేశమును గట్టిగా పాటించవలెను. ప్రతి అహ్మదీ తన మనసు కొరకు తానే ఉపదేశకుడు. కనుక ఈ కోణములో అనుక్షణం తనను తాను పరిశీలించుకోవలెను.

సయ్యిద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు ఉపదేశించిరి.

"నమాజులను క్రమం తప్పకుండా సలుపుము. కొందరు ఒక్క పూట నమాజ్ మాత్రమే సలుపుతారు. నమాజులు క్షమించబడవని వారు గుర్తుంచుకోవలెను. తుదకు ప్రవక్తలకే క్షమించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. ఒక వర్గము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చెను. వారు నమాజ్ క్షమించబడాలని కోరిరి. వారు (సల్ల) ఇట్లనిరి. ఆచరణ లేని ధర్మము శూన్యము. కనుక ఈ విషయమును గట్టిగా జ్ఞప్తియందుంచుకొనుము. అల్లాహ్ తఆలా ఆదేశముల ప్రకారము తమ ఆచరణములను మార్చుకొనుము."

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

ఇందు వలన ప్రతి అహ్మదీ నమాజ్‌ను స్థాపించుట గురించి శ్రద్ధ చూపవలెను. ఎందుకనగా ఆధ్యాత్మిక అభివృద్ధి, అల్లాహ్ తఆలా సామీప్యము పొందుటకు ఇదే ముఖ్యమైన మార్గము.

నేను సూచించదలచిన రెండవ విషయము ఖిలాఫత్‌తో అనుసంధానమగుట. ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించే అనుగ్రహమిచ్చి అల్లాహ్ తఆలా మీపై పెద్ద ఉపకారము చేసెను. అనంతరం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మినందుకు ఖిలాఫత్ అను వరమును కూడ ప్రసాదించి, ఈ మహా గొప్ప ఆధ్యాత్మిక వ్యవస్థతో జోడించెను. దీని ద్వారా జమాఅత్ ప్రతి వ్యక్తికి పదే పదే అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త విధేయత పట్ల సూచించెను. ఆధ్యాత్మిక విజయములు కేవలం విధేయతతో మాత్రమే లభించును. విధేయతను శిరసావహించు వారు మాత్రమే సఫలములు, విజయములు పొందుతారు. కనుక ప్రతి అహ్మదీ ఒక వైపు తమ ప్రార్థన ప్రామాణికములను పెంచుకొనుటకు ప్రయత్నించుచు వర్తమాన ఖలీఫాతో వ్యక్తిగత సంబంధమును ఏర్పాటు చేసుకోవలెను. విధేయత ప్రామాణికములను అత్యుత్తమ స్థాయికి చేర్చుటకు ప్రయత్నించవలెను, శ్రమించవలెను. ఎం.టి.ఏ.లో ప్రసారమగుచున్న కార్యక్రమాలను తిలకించవలెనని నేను ప్రపంచవ్యాప్త అహ్మదీయులకు పదే పదే సూచించినాను. తల్లిదండ్రులు కూడ ఇటు వైపు శ్రద్ధ చూపవలెను. తమ సంతానమును కూడ ఎం.టి.ఏ.తో అనుసంధానించవలెను. మీ ఆధ్యాత్మిక మనుగడకు ఇదొక ఆధ్యాత్మిక భోజనము. దీనితో మీ ధార్మిక అవగాహన పెరుగును. ఆధ్యాత్మికతలో ప్రగతి కలుగును. ఖిలాఫత్‌తో సంపూర్ణ సంబంధము ఏర్పడును. ప్రపంచములోని ఇతర విషపూరిత చానల్ల నుండి కూడ రక్షించబడుదురు. నా ఈ ఉపదేశములను పాటించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మీకు కలిగించుగాక! ఆమీన్.

ఇట్లు
మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రచారంను, వారి(అ) ఆహ్వానంను, వారి నామమును, ప్రపంచ నలు మూలలకు చేరవేయుదునని వాగ్దానము చేసినాడు, నిస్సందేహముగా ఈ వాగ్దానము ఉన్నప్పటికి, అల్లాహ్ తాలా తన వాగ్దానము ప్రకారము ఈ కార్యమును నెరవేర్చుచున్నను, రాభోవు కాలంలో కూడ ఇన్షా అల్లాహ్ నెరవేర్చును. అయిన కూడ నా పుస్తకముల నుండి విజ్ఞానమును పొంది హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ప్రచారము చేసిన విధముగా మీరు కూడ ప్రచారం చేయగలరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు జమాఅత్ సభ్యులకు సూచించిరి.

మొదటి విషయము ఏమిటనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకాలను తప్పకుండా చదువవలెను, చదివి వాటిని అర్థం చేసుకోవలెను. ఆ తరువాత వాటి నుండి ఒక ఉపన్యాసమును సిద్దము చేసుకోవలెను. ఈ మార్గదర్శక సూత్రాలు ముభల్లిఘ్‌ల కొరకు కూడ గలవు. దాఇయానే ఇలల్లాహ్ (ధర్మ ప్రచారం చేయువారు) కొరకు కూడ గలదు. విజ్ఞాన సమావేశాలకు వెళ్ళేవారికి కూడ ఈ సూత్రాలు వర్తించును. ఈ విధముగా ఉపన్యాసమును సిద్దము చేసుకున్నచో వీటి ద్వారా పెద్ద పెద్ద ఆచార్యులు, పేరు గాంచిన ధార్మిక పండితులు, ధర్మమును విమర్శించేవారు కూడ ప్రభావితమగుదురు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలను క్షణ్ణంగా తప్పకుండా చదువుకోవాలి, తద్వారా మన ధార్మిక విజ్ఞానము కూడ పెరుగుతుంది. అంతేగాకా ఆ రచనల పఠణము వలన మన ఆధ్యాత్మికత కూడ పెరుగుతుంది.

జమాఅత్ సభ్యులు తమ మురబ్బిలను, ముబల్లఘ్‌లను ఎలా చూసుకోవలెనో అలా చూసుకోరు. ఈ విషయంలో కొన్ని ప్రాంతాల నుండి పిర్యాదులు కూడ అందుతాయి, కాని నేను చెప్పదల్చిన మరో విషయం ఏమిటనగా ముభల్లిఘ్‌లు, మౌల్లిమ్‌లు తమ గౌరవమును స్థిర పర్చుకొనుటకు విద్యా, ఆధ్యాత్మిక స్థాయిని పెంచుకొనుటకు ప్రయత్నించవలెను. ఇది చాలా భాధ్యతయుతమైన కర్తవ్యము. తద్వారా వారికి వ్యతిరేకంగా ఏ జమాఅత్ సభ్యునికి కూడ తప్పుడు విషయంను ప్రస్తావించు అవకాశం దొరకదు. కొన్ని చోట్ల కొందరు నిర్వాహకులు మురబ్బీల గూర్చి తప్పుగా మాట్లాడు కొందురు. మురబ్బి సంస్కరించుటకు ప్రయత్నించినచో వారికి వ్యతిరేఖంగా మాట్లాడడం ప్రారంభించెదరు.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 08 జులై 2016 ( 08 వఫా 1395 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అనుహు స్వీయానుభూతితో తెల్పిన ఉపదేశము, గుణపాఠములతో కూడిన కొన్ని విషయాలను, మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఆధారం చేసుకొని వారు (ర) తెల్పిన మరి కొన్ని విషయాలను నేను ఇప్పుడు మీ ముందు ప్రస్తావించెదను.

మొదటి విషయము ప్రచారంను గూర్చి సంబంధించినది. దేశ విభజన తరువాత జల్సా సాలాన ఖాదియాన్ లో నున్న జమాఅత్ సభ్యులకు ప్రచారంను గూర్చిన సందేశమును పంపిరి. ప్రచారం చేయుట మీ భాధ్యత, కావున ఇందుకు మీరు తీవ్రంగా శ్రమించాలని వారు (ర) ఆ సందేశములో సూచించిరి. నేను నీ ప్రచారమును భూమి అంచుల వరకు చేరవేయుదునని నిస్సందేహముగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు సువార్త వాణి ద్వారా తెలిపెను. ( అల్ హఖం, తేది మార్చి 27, మరియు ఎప్రిల్ 6, 1898. సంపుటి2, పుట 13, సంచిక 5-6) మరల వారు (ర) ఇలా తెల్పిరి, అల్లాహ్ తాలా నీ నామమును ప్రపంచం అంతమొందు వరకు గౌరవముగా స్థిరపర్చును, నీ ఆహ్వానాన్ని ప్రపంచ నలు మూలల వరకు చేరవేయును.

(ఆయినా కమాలాతే ఇస్లాం, రుహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 648)

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రచారంను, వారి(అ) ఆహ్వానంను, వారి నామమును, ప్రపంచ నలు మూలలకు చేరవేయుదునని వాగ్దానము చేసినాడు, నిస్సందేహముగా ఈ వాగ్దానము ఉన్నప్పటికి, అల్లాహ్ తాలా తన వాగ్దానము ప్రకారము ఈ కార్యమును నెరవేర్చుచున్నను, రాభోవు కాలంలో కూడ ఇన్షా అల్లాహ్ నెరవేర్చును. అయిన కూడ నా పుస్తకముల నుండి విజ్ఞానమును పొంది హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ప్రచారము చేసిన విధముగా మీరు కూడ ప్రచారం చేయగలరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు జమాఅత్ సభ్యులకు సూచించిరి. మొత్తానికి అల్లాహ్ తాలా యొక్క వాగ్దానాల నుండి పూర్తిగా ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా వాగ్దానములు నిస్సందేహముగా ఉన్నను, సమయపు అవతారున్ని విశ్వసించి వాగ్దానపు ప్రతిజ్ఞ చేసిన వారిపై మీరు ధర్మ కార్యములో ముందు ఉంటూ అల్లాహ్ తాలా అనుగ్రహంనకు అర్హులు కండి, అనే బాధ్యతలను అప్పగించడం జరిగినది. ఈ విధముగా మనము నడుచుకున్నప్పుడే మనము నిర్వర్తించిన కార్యములలో అల్లాహ్ తాలా శుభములను చేకూర్చును. మరియు క్రొత్త క్రొత్త మార్గాలను చూపును. ప్రచారం కొరకు ఎన్నో మార్గాలను చూపినట్లు మనము కూడ అనుభవంను కల్గి యున్నాము.

మొత్తానికి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) గారి ప్రచారంను గూర్చిన సందేశమును మీ ముందు వినిపించెదను. అందులో ఖాదియాన్‌లో అహ్మదీయులు అల్ప సంఖ్యలో ఉన్నను, ప్రచార సాధనాలు నామ మాత్రమే ఉన్నను, ఈ భాధ్యత గల కర్తవ్యము వైపు శ్రద్ద చూపించుతు, దర్వెషులను ప్రోత్సాహించడమైనది. దర్వెషులను ప్రోత్సహించడం కొరకు వారు (ర) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆరంభపు స్థితిగతులను కూడ ఆ సందేశములో పేర్కొనిరి. వారు(ర) దర్వెషులను ఉద్దేశిస్తు ఇలా తెల్పిరి: "నిస్సందేహంగా ఖాదియాన్‌లో మీ సంఖ్య 313 మాత్రమే, కాని అల్లాహ్ తాలా సూచించిన కార్యమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రారంభించినప్పుడు ఖాదియాన్‌లో అహ్మదీయుల సంఖ్య కేవలం ఇద్దరు లేదా ముగ్గురు ఉండేవారనే విషయమును మీరు మరచిపోకూడదు. మూడు వందల మంది నిశ్చయంగా ముగ్గురి కన్న అధికమే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేసినప్పుడు ఖాదియాన్ జనవాసుల సంఖ్య 1100మాత్రమే. 1100 మరియు ముగ్గురి నిష్పత్తి 1/366 వలె ఉండును. ( అనగా ఒకరికి పోటి 366 మంది ఉండెదరు) ఒకవేళ నేటి సమయంలో (ఈ సందేశమును వారు (ర) పంపుచున్నప్పుడు) ఖాదియాన్‌లో జనాభా మొత్తము 12000 ఉన్నచో ప్రస్థుతం ఖాదియాన్‌లో ఉన్న అహ్మదియ్యుల సంఖ్యను నిష్పత్తిగా మలచినచో 1/36గా వచ్చును. (అనగా 36 మందికి

పోటిగా ఒక అహ్మదీయుడు. గతంలో ఒక అహ్మది 366 మందికి పోటీగా ఉండేవాడు. వారు (ర) ఖాదియాన్ వాస్తవ్యులను గూర్చి ఇట్లు తెల్పిరి) మొత్తానికి ఖాదియాన్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవ కార్యమును ప్రారంభించిన సమయం కన్న పది రెట్ల బలం అధికంగా మీకు గలదు. అంతేగాకా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దైవ కార్యమును ప్రారంభించినప్పుడు ఖాదియాన్ గాకుండ మరే ఇతర ప్రాంతాలలో అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడలేదు. కాని నేడు భారత దేశములో ఇరువదుల సంఖ్యలో జమాఅత్‌లు గలవు. ఆయా జమాతులను మేల్కొల్పడం, పటిష్ఠం చేయడం, ఒక నూతన సంకల్పంతో వాటిని ముందుకు తీసుకెళ్ళడం అంతేగాకా భారతదేశ నలుమూలల వైపు ఇస్లాం మరియు అహ్మదియ్యత్ సందేశమును వ్యాపింపజేయుటకు తగిన శక్తి సామార్ధ్యములన్నింటిని ఏకం చేయడం ఇవి మీ భాధ్యతయే.

(సవానే ఫజులే ఉమర్, సంపుటి4, పుట 388-389)

నేడు ఖాదియాన్‌లో కూడ ఈ నిష్పత్తియే ఉండవచ్చును. ఒకవేళ అహ్మదీయులు వేల సంఖ్యలో ఉన్నచో ఇతరుల సంఖ్య కూడ పెరిగి ఉండవచ్చును. నేటి సాధనాలు పూర్వం కన్న అధికంగా, ఉత్తమముగా కూడ ఉన్నవి. అల్లాహ్ తాలా అనుగ్రహంతో మనకై అనేక రకాల ప్రచార మార్గాలు కూడ ఉన్నాయి. అల్లాహ్ తాలా అనుగ్రహంతో భారతదేశంలో కూడ అనేక విధాలుగా జమాఅత్ పరిచయం భారతీయుల వరకు చేరుతుంది, కాని అచట ఈ దైవకార్యం కొరకు పని చేయువారు, జీవిత సమర్పికులు, ముబల్లిఘ్‌లు, మొఅల్లిములు వ్యక్తిగతంగా తమ వంతు ప్రయత్నాలను వేగవంతం చేయవలసి యున్నది. దెబ్బలు కూడ తినుచున్నారు. వ్యతిరేకత కూడ కొనసాగుతుంది. అయిన కూడ విజ్ఞతతో తమ ప్రచార కార్యక్రమమును ముందుకు సాగించవలెను. (ఇన్షా అల్లాహ్)

అల్లాహ్ తాలా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించుతు, దానిని వ్యాపింపజేయాలని ఆదేశించిన విషయమును ఇతర దేశాల వారు కూడ ముందుంచుకొవలెను. పవిత్ర ఖుర్ఆన్ కూడ ఈ విధముగానే ఆదేశించినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఇలా ఉపదేశించిరి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి కూడ అల్లాహ్ తాలా ఈ విధముగానే ఆదేశించిరి. కాని మనము ప్రతి చోట, ప్రతి జమాఅత్‌లో ప్రతి దేశములో ఒక పటిష్ఠమైన ప్రణాళికను రూపొందించు కోవలసిన అవసరం గలదు. తద్వారా మనము మన కార్యమును చాలా వేగవంతముగా వ్యాపింపజేసుకోవచ్చును. ప్రచారంతో పాటు జమాఅత్‌లో చేరిన వారికి కూడ క్రమ శిక్షణ నిస్తు వారిని కాపాడుకోవడం కూడ ఒక పెద్ద భాధ్యతయే. అనేక చోట్ల ప్రచారం నిర్వహిస్తారు, ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తారు, కాని వారికి సరైన శిక్షణ ఇచ్చెవారు లేకపోవడం వలన అనేకులు చేజారిపోతారు.

భారతదేశంలో అధిక సంఖ్యలో గ్రామాలలో నివసించెవారు, పేదవారు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తారు. ఆ తరువాత వ్యతిరేకత ఏర్పడినచో వారు భయ భ్రాంతులకు గురి అయ్యి వారి బలహీన విశ్వాసం వలన వారు వెనుక అడుగు వేస్తుంటారు. ఒకవేళ అచట మన నిర్వాహకులు, దైవ కార్యమును కొనసాగించువారు ఒక పక్క ప్రణాళికను రూపొందించుకొని బాధ్యతను నిర్వహించినచో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా ఉత్తమ ఫలితాలనిచ్చు విధముగా ప్రచార కార్యక్రమము ఉండును. ఇవియే గాకా శిక్షణ శాఖతోపాటు అనేక ఇతర శాఖలే గాక నూరుల్ ఇస్లాం అనే నూతన శాఖను కూడ ప్రారంభించిరి. ఈ శాఖ అనేక సాధనాలతో అనగా ఫోన్, పత్రిక ప్రకటనల ద్వారా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అదే విధముగా వఖ్ఫే జదీద్ శాఖలో కూడ ప్రచారానికి ఒక భాగమును కేటాయించి ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నూతన అహ్మదీయుల ప్రాంతాలలో ఎదురయ్యే వ్యతిరేఖత వలన భయ భ్రాంతులకు గురి అయ్యే అహ్మదీయులకు ధైర్యం చేకూర్చడం కొరకు ఈ శాఖల వారు ఆయా ప్రాంతాలలో పర్యటించవలెను. అంతేగాకా ఎక్కడైన, ఎవరికైన ఏదైన చిన్న సమస్య తలెత్తిన కూడ వెంటనే జిల్లా అధికారులు, కేంద్రీయ ప్రతినిధులు అది చిన్నపాటి గ్రామమైనను, ఆయా ప్రాంతాలకు చేరుకొని వారి సమస్యను దూరం చేయుటకు ప్రయత్నించాలి.

ఈ విధముగానే ఆఫ్రికా దేశాలకు చెందిన ప్రజలకు, ముబల్లిఘ్‌లకు తమ నుండి దూరమైన వారిని సంప్రదించుటకు ప్రయత్నించాలి, అదే విధముగా ఎల్లప్పుడు ప్రాంతీయ ప్రజలతో సంప్రదింపులు జరుపుచు అనుక్షణం వారి పరిస్థితులను పరిశీలించుటకు అనుగుణంగా ఒక ప్రణాళికను రూపొందించుకోవాలి, ఎందుకనగా అయా ప్రాంతాలలో కూడ ఏ విధముగా అచటి అహ్మదీయులను భ్రష్టు పట్టించుటకు ముల్లాలు అక్కడి చేరుకొని వారి వంతుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు నేను గతంలో కూడ జుమా ప్రసంగంలో, దరస్‌లలో తెలుపడమైనది. మొత్తానికి ఏ ఏ ప్రాంతాలలో అధిక శాతం బైఅత్‌లు చేయించడమైనదో, ఏ ఏ ప్రాంతాలలో పేద అహ్మదీయులున్నారో ఆయా ప్రాంతాలలో ఇలాంటి కార్యచరణను రూపొందించి ఆచరణలో పెట్టాలి.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) ఖ్వాజా కమాలొద్దిన్ గారిని గూర్చి మరియు వారు ఏవిధముగా తన విజ్ఞానాన్ని పెంచుకున్నారు, అందులో గల రహస్యం ఏమిటనే విషయమును ఈ విధముగా తెల్పిరి: ఖ్వాజా కమాలొద్దిన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహస్సలాం గారి హస్తములపై బైఅత్ చేసిరి. కాని రెండవ ఖలీఫా గారి ఎన్నిక సమయంలో దుష్ప్రచారమునకు గురై అహ్మదీయేతరులకు నాయకత్వం వహించిరి. మొత్తానికి వారికి నాయకత్వం కావలసి యుండెను, ఆ నాయకత్వం వారికి అహ్మదీయేతరులలో లభించినది. మరల వారు (ర) ఇట్లనిరి, "ఖ్వాజ కమాలొద్దిన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకాలను చదివి ఒక ఉపన్యాసమును సిద్ధము చేసుకొనేవారు. ఆ తరువాత ఖాదియాన్‌కు చేరుకొని తరువాతి కాలంలో ప్రధమ ఖలీఫాగా ఎన్నికైన హజ్రత్ హకీం నూరొద్దిన్ గారిని, ఇతర విద్యావేత్తలను కలిసి వారి సలహాలు, సూచనలు తీసుకొని ఆ ఉపన్యాసంను సరి చేసుకొనేవారు, ఇలా పరిపూర్ణమయిన ఉపన్యాసంతో ఆ తరువాత భారతదేశంలోని అనేక ప్రాంతాలలో పర్యటించి ఆయా అంశాలపై ఉపన్యసించేవారు. ఈ విధముగా వారు ఒక ప్రముఖ ఉపన్యాసుకుడిగా పేరు గడించిరి". హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లనిరి: " ఒకవేళ ఎవరి వద్దనైన 12 ఉపన్యాసములు ఉన్నచో వారికి తప్ప కీర్తి ప్రతిష్ఠలు చేకూరుతాయని ఖ్వాజ కమాలొద్దిన్ గారు తెల్పెవారు".మరల ఇట్లనిరి, "ఖ్వాజా గారు 7 ఉపన్యాసములనే సిద్ధము చేసుకొవడంతో వారికి విలాయత్‌కు (నేటి ఇంగ్లాండ్ దేశం) వెళ్ళే అవకాశం లభించినది. కాని వారు ఆ 7 ఉపన్యాసములతోనే చాలా వరకు పేరు ప్రఖ్యాతలను సాధించుకొనిరి". మరల వారు ఇట్లనిరి, "ఒక ఉపన్యాసమునైన ఒకరు చాలా మంచిగా సిద్దము చేసుకున్నచో ఒక్కటే అయినందున చాలా భాగా గుర్తుంచుకోవచ్చును, అందువలన దాని ద్వారా ప్రజలపై చాలా ప్రభావంను చూపించవచ్చునని నేను భావిస్తున్నాను".

మొదటి విషయము ఏమిటనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకాలను తప్పకుండా చదువవలెను, చదివి వాటిని అర్ధం చేసుకోవలెను. ఆ తరువాత వాటి నుండి ఒక ఉపన్యాసమును సిద్దము చేసుకోవలెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఈ అంశంను వివరిస్తూ మరల ఇట్లు తెల్పిరి; " పూర్వపు కాలంలో (అరభి వ్యాకరణములోని) సర్ఫ్ కొరకు ఒక ఉపాధ్యాయుడు ఉండేవాడు, నౌహ్ కొరకు ఒక ఉపాధ్యాయుడు ఉండేవాడు, కాల్చిన రొట్టె కొరకు ఒక ఉపాధ్యాయుడు ఉండేవాడు, కాల్చని రొట్టె కొరకు ఒక ఉపాధ్యాయుడు ఉండేవాడు.( కాని నేడు సామాన్య శాస్త్రము అభివృద్ధి చెందినందున ప్రత్యేక పరిశోధన పేరుతో, పరిశోదించడం ప్రారంభించినారు) మరల వారు (ర) ఇట్లనిరి, "ఉపన్యాసుకులకు మంచి అంశాలపై ఉపన్యాసమును సిద్దము చేసి ఇవ్వవలెను, వారు బయటికి వెళ్ళి అవే ఉపన్యాసములను ఇవ్వవలెను. దీని ఫలితంగా జమాఅత్ ఉద్దేశమును గూర్చి ఉపన్యసించగలరు. ఇలా అయినచో వారు ఏమి ఉపదేశిస్తున్నారో మనము ఇక్కడ కూర్చొనే చెప్పుకోగలము. వాస్తవానికి ఉపన్యాసములు ఇలానే ఉండవలెను. వీటితో పాటు స్థానికి అవసరములను బట్టి సహాయ ఉపన్యాసములుగా మరేదైనా అంశముపై వారు ఉపన్యసించ వచ్చును".

(అల్ ఫజల్ తేది నవంబర్ 7,1945. సంపుటి 33, నెంబర్ 261,పుట 3)

ఈ మార్గదర్శక సూత్రాలు ముభల్లిఘ్‌ల కొరకు కూడ గలవు. దాఇయీనే ఇలల్లాహ్ (ధర్మ ప్రచారం చేయువారు) కొరకు కూడ గలదు. విజ్ఞాన సమావేశాలకు వెళ్ళేవారికి కూడ ఈ సూత్రాలు వర్తించును. ఈ విధముగా ఉపన్యాసమును సిద్దము చేసుకున్నచో వీటి ద్వారా పెద్ద పెద్ద ఆచార్యులు, పేరు గాంచిన ధార్మిక పండితులు, ధర్మమును విమర్శించేవారు కూడ ప్రభావితమగుదురు. గత కొద్ది రోజుల క్రితం ఇచట కూడ ఒక

ప్రచార సమావేశ వేడుకను నిర్వహించినారు, అందులో ఇస్రాయీల్ నుండి ఒక పేరు గాంచిన యూద ఆచార్యుల వారు కూడ పాల్గొనిరి. వారు ఎన్నో పుస్తకాలను రచించిరి. ఆ వేడుకలో మన ఒక యువ మురబ్బి గారు చాలా ఉన్నతంగా ఉపన్యాసమును సిద్దము చేసుకొని ఉపన్యసించిరి. ఆ ఉపన్యాసముతో ఆ యూద ఆచార్యులు ప్రభావితులైరి. ఆ ఆచార్యుల వారు చాలా తెలివిగా ఇస్లాం, ఖిలాఫత్‌ను గూర్చి కొన్ని విషయాలు మరియు ఇస్లాంకు వ్యతిరేకంగా కొన్ని విషయాలు ప్రస్తావించగా, మన మురబ్బి గారు చాలా మృదువుగా వారికి సమాధానం ఇచ్చిరి, ఆ వేడుక తరువాత అతను నాతో కలసి మీ మురబ్బి గారు చాలా మేధావులు, ఇస్లాం గూర్చి అభ్యంతరాలు వ్యక్తం చేయువారు, అహ్మదియేతర స్కాలర్స్ ముందు వారి అభ్యంతారలను ఆధారలతో చాలా తెలివిగా రద్దు చేసినారని తెల్పిరి. లేదా ప్రతిపక్షాల వద్ద ఎలాంటి ఆధారం లేకుండెను. కాని జమాఅత్ అహ్మదియ్యా వద్ద అల్లాహ్ తాలా అనుగ్రహం వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అందించిన ఒక పెద్ద విజ్ఞాన బంధాగారము గలదు, వాటిని మనము చదివి, అవగాహణ చేసుకున్నచో ఎవరి నోరునైన మనము మూయించగలము. అలాంటి వారి ముందు ఎవ్వరు కూడ నిల్వలేరు.

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలను క్షణ్ణంగా తప్పకుండా చదువుకోవాలి, తద్వారా మన ధార్మిక విజ్ఞానము కూడ పెరుగుతుంది. అంతేగాకా ఆ రచనల పఠణము వలన మన ఆధ్యాత్మికత కూడ పెరుగుతుంది.

పూర్వికులలో గల ప్రచారం శ్రద్దను గూర్చి వివరిస్తు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి, నేను బాల్యంలో ఉండగానే నా మిత్రులతో కలసి ఒక సంఘమును ఏర్పాటు చేసినాను. ఆ సంఘము ద్వారా "తష్ఈజుల్ అజ్‌హాన్" సంచికను మేము ప్రారంభించాము. మరల వారు (ర) ఇట్లనిరి, "ఆనాటి నా మిత్రులలో ఒకరు చౌదరి ఫతహ్ ముహమ్మద్ సయాల్ గారు కూడ ఉండిరి. ( తరువాత కాలంలో వారు యు, కే లో ముభల్లిఘ్‌గా కూడ పని చేసారు. వారి కుమార్తె వివాహం చౌదరి అబ్దుల్లాహ్ గారితో జరిగినది. ( చౌదరి అబ్దుల్లాహ్ ఖాన్ గారు చౌదరి జఫరుల్లాహ్ ఖాన్ గారి చిన్న తమ్ముడు) మరల వారిట్లనిరి, ఒకానొకప్పుడు చౌదరి అబ్దుల్లాహ్ ఖాన్ గారి భార్య నాతో ఇలా తెల్పిరి, అబ్బాజీ గారిని ( చౌదరి ఫతహ్ ముహమ్మద్ సయాల్ గారిని) నాజిర్ ఆలాగా నియమించినప్పుడు ఒకవైపు నేను నా జీవితమును ప్రచారం కొరకు అంకితము చేయగా, మరోవైపు నన్ను తీసుక వచ్చి కుర్చి మీద కూర్చోబెట్టిరని వారు ఇంటికి వచ్చి చాలా ఆవేదన చెందిరి. ( హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లనిరి) మరోవైపు మన జమాఅత్‌లోని కొందరు జీవింతం అంకితం చేయువారికి గౌరవం లభించవలెనని ఉత్తరాలు వ్రాస్తుండడంను మనము చూస్తుంటాము".

(అల్ ఫజల్ తేది, 22 అక్టోబర్ 1955 సంపుటి 9/44 నెంబర్ 247, పుట 6)

మన పూర్వికులలో ప్రచారం చేయవలెననే తపన ఎంతగా ఉండేదో ఈ సంఘటణ ద్వారా మనకు తెలియుచున్నది. కార్యాలయాలలో వారిని నియమించుట కన్న ప్రచారానికే వారు అధిక ప్రాధాన్యతను ఇచ్చెవారు. కాని నేటి కాలపు పరిస్థితులు అందుకు భిన్నంగా మమ్ము కేంధ్ర కార్యాలయాలలో నియమించ గలరని దరఖాస్తులు చేసుకుంటారు.

గుర్తుంచు కోవలసిన మరో విషయం ఏమిటనగా, మన ముభల్లిఘ్, మౌల్లిమ్‌ల పట్ల కొందరు జమాఅత్ సభ్యులు గౌరవంగా వ్యవహరించరు. అనగా జమాఅత్ సభ్యులు తమ మురబ్బిలను, ముబల్లఘ్‌లను ఎలా చూసుకోవలెనో అలా చూసుకోరు. ఈ విషయంలో కొన్ని ప్రాంతాల నుండి పిర్యాదులు కూడ అందుతాయి, కాని నేను చెప్పదల్చిన మరో విషయం ఏమిటనగా ముభల్లిఘ్‌లు, మౌల్లిమ్‌లు తమ గౌరవమును స్థిర పర్చుకొనుటకు విద్యా, ఆధ్యాత్మిక స్థాయిని పెంచుకొనుటకు ప్రయత్నించవలెను. ఇది చాలా భాధ్యతయుతమైన కర్తవ్యము. తద్వారా వారికి వ్యతిరేకంగా ఏ జమాఅత్ సభ్యునికి కూడ తప్పుడు విషయంను ప్రస్తావించు అవకాశం దొరకదు. కొన్ని చోట్ల కొందరు నిర్వాహకులు మురబ్బీల గూర్చి తప్పుగా మాట్లాడు కొందురు. మురబ్బి సంస్కరించుటకు ప్రయత్నించినచో వారికి వ్యతిరేఖంగా మాట్లాడడం ప్రారంభించెదరు.

దు:ఆ ఆమోద రహస్యము ఏమిటి? దీని అంతరమును తెలుపుచు వారిట్లనిరి, ఎవరి దు:ఆలతో అల్లాహ్ తాలా గొప్ప విప్లవమును సృష్ఠించునో, అలాంటి వ్యక్తులను సిద్దము చేయుటకు, అట్టి సంకేతములను చూపించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిరి. వారు(అ) మరల ఇట్లనిరి:

"చూం పేష్ ఆం బురూఇ కార్ యక్ దు:ఆ బాషిద్"

దీని అర్ధం ఏమనగా ప్రపంచమంతయు చేయలేని పనిని కేవలం ఒక్క దు:ఆయే చేసి చూపుతుంది. కాని అల్లాహ్ తాలా దు:ఆలన్నింటి స్వీకరిస్తాడని దీని అర్ధం కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సుపుత్రుడు మిర్జా ముభారక్ అహ్మద్ పరమపదించిరి. మౌల్వి అబ్దుల్ కరీం గారు కూడ పరమపదించిరి. వారు (అ) వారి కొరకు దు:ఆలు కూడ చేసిరి, అయినను వారు పరమపదించిరి. ఇది కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యతకు ఒక నిదర్శనమే. ఎందుకనగా ముభారక్ అహ్మద్ మరణం గూర్చి ముందే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటించిరి. ఏ విషయమునైతే ముందే ప్రకటించడం జరుగుతుందో అది ఒక నిదర్శనం అవుతుంది. కావున ప్రతి దు:ఆ ఆమోదించబడదు, ప్రతి దు:ఆ రద్దు చేయబడదు. హం ఏ దు:ఆ నైతే ఆమోదించవలెనని అల్లాహ్ తాలా భావించునో దానిని తప్పకుండా ఆమోదించును. దానిని ఎవరు తిరస్కరించలేరు.

దు:ఆల ఆమోదపు విషయంలో పైఘామియోం (జమాఅత్ నుండి విడిపోయిన ఇది ఒక వర్గము) ల "వారి దు:ఆల నిదర్శనములు కొనసాగుతున్నాయా?" అనే సందేహమునకు సమాధానం నిస్తు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై వర్షించిన అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహములు వర్షించుట కూడ అనివార్యము. నీపై ఆ అనుగ్రహములు వర్షించడం లేదనే హక్కు పైఘామియోంలకు కలదు. ( అనగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ద్వారా, హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) పై ఆ అనుగ్రహములు వర్షించడం లేదని వారు అనవచ్చును) కాని నాకు పోటిగా వారు ఒక నాయకుడి గాని, ఆధ్యాత్మిక గురువును గాని నిలిపి అతనిపై ఈ అనుగ్రహములు కురుస్తున్నాయని ప్రకటించినచో , ఒకవేళ వాస్తవముగా అతనికి భవిష్యవాణిలను అందించినచో, అతని దు:ఆలు ఆమోదించబడినచో నిశ్చయముగా మేమే తప్పిదముపై ఉన్నామని స్వీకరించెదము. అయిన కూడ దీని ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యనిదర్శనము నిరూపితమగును. (కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యతపై మచ్చ వచ్చు విధముగా మీరు అభ్యంతరమును వ్యక్త పర్చకూడదు, ఎందుకనగా మీరు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ తాలాయే అవతరింప జేసినాడని విశ్వసించుతారు. ఆ అవతరణ ధర్మ పుణరుద్దరణ కొరకేనని మీరు విశ్వసించిన పర్వాలేదు. మొత్తానికి వారు సత్యవంతులని, వారు దు:ఆలు స్వీకరించబడినవని, వారు భవిష్యవాణులు కూడ చేసినారని కూడ మీరు విశ్వసించుతున్నారు.) ఈ ఆంశంలోని మొదటి విషయం ఏమనగా ఒకవేళ మీరు నా మాటను వినదలచుకో లేకున్నచో వినకుము. కాని ఎవరో ఒక ధార్మిక నాయకున్ని లేదా మరే నాయకుడినైన నాకు పోటిగా తీసుకవచ్చి అతని దు:ఆలు స్వీకరించ బడుతాయని నిరూపించుము. అలా నిరూపించినచో మేము తప్పిదముపై ఉన్నామనే విషయంను ఎలాంటి అభ్యంతరం లేకుండా స్వీకరించదెము. కాని మీరు ఆ అనుగ్రహములు నేడు లభించడం లేదని అన్నచో మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతపై అభ్యంతరం వ్యక్తపర్చిన వారగుదురు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి, వారి పరిస్థితి ఎంత ఉధాసీనతగా ఉన్నదనగా వారు దు:ఆలు స్వీకరించబడు ద్వారమునే మూసివేసి కూర్చొన్నారు".

(అల్ ఫజల్ తేది 12 జులై 1940, 12 వఫా 1319, సంపుటి 28, పుట 6, సంచిక 157)

కొన్ని చిన్న చిన్న ఉదాహరణలు కూడ గలవు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారు ఆ ఉదాహరణలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆధారముగానే తెల్పిరి, అందులో గూనిగల ఒక స్త్రీకి చెందిన ఉదాహరణ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి, ఆమే వీపు గూనిపోయి ఉండెను. ఎవరు ఒకరు ఆమేతో నీవు వీపు నిటారుగా కావాలని కోరుచున్నావా? లేక ఇతరుల వీపు కూడ గూని పోవాలని కోరుకుంటున్నావా? అని ప్రశ్నించెను. కొందరి స్వభావంలోనే మొండితనం ఉంటుంది, (అసూయ కూడ ఉంటుంది.) ఎంతో కాలంగా నేను గూనితోనే ఉన్నాను, ప్రజలు నా గూనిపై హాస్యం, హేళన చేస్తున్నారు. (ఈ గూని ఇకపై

నిటారుగా మారే అవకాశం లేదు. ఇది ఇలాగే ఉంటుంది. నేను వృద్ధురాలని కూడ అయినాను) కాని ఈ ప్రజలందరు గూనిగా మారినచో నేను కూడ వారిపై హాస్యించి, హేళన చేసినచో ఆనందము కల్గునని ఆ స్త్రీ సమాధానం ఇచ్చెను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇట్లనిరి, "వాస్తవానికి కొందరు ఇలాంటి అసూయ స్వభావంను కల్గి యుందురు. ఇలాంటి వారు తమ బాధ దూరము కావాలని ఆశించుకోరు, కాని ఇతరులకు బాధ కలుగవలెనని వారు కోరుకుందురు".

(అల్ ఫజల్ ఆగష్టు 2, 1961. సంపుటి 15/5, పుట 5, సంచిక 177)

కావున మనము ఇలాంటి అసూయ చెందు వారి నుండి దూరముండవలెను. అంతేగాకా మనము ఇలా అసూయ చెందకుండా, ఈ విధమైన అసూయతో కూడిన మాటలు మాట్లాడ కుండ ఉండుటకై అల్లాహ్ తాలాతో దు:ఆ చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరో అంధుని సామెతను ఇట్లు తెల్పేవారు. ఒక అంధుడు ఉండేవాడు, రాత్రిలో మరోకరితో సంభాషించు చుండెను. వారి సంభాషణల వలన మరో వ్యక్తి నిద్రకు భంగం కలుగు చుండెను. అందువలన అతడు హాఫిజ్ గారు నిద్రపోండి అని అనెను. అందుకు ఆ అంద హాఫిజ్ గారు మేము నిద్రపోవడం ఏమిటి? మౌనంగా ఉండడమే కదా! దాని అర్థం కేవలం కండ్లు మూసుకోవడం, మౌనంగా ఉండడంనే నిద్ర అంటారు కదా!. నా కండ్లు ముందే మూసుకపోయాయి. ఇప్పుడు నిశబ్ధంగా ఉండాలి అంతే కదా! (నేను మౌనమును పాటించెదను) వారు (అ) మరల ఇట్లనిరి: "ఒక విశ్వాసికి ఈ బాధకరమైన ఘడియలు బాధాకరంగా యుండవు. ఎందుకనగా నేను గతంలోనే ఈ పరిస్థితులకు అలవాటు పడిపోయినాను. ఒక విశ్వాసిని ప్రపంచము హతమార్చదలచును. అప్పుడు ఆ విశ్వాసి ఇట్లనును. నన్ను హత మార్చి మీరు ఏం సాధించగలరు. నేను అల్లాహ్ తాలా కొరకు ముందే చనిపోయాను". (అల్లాహ్ తాలా కోరికాను సారంను ఆచరించుటకు నేను ఎల్లప్పుడు సిద్ధమే. అతని కొరకు నేను ప్రాణమిచ్చుటకు సిద్దమే.) మరల వారిట్లనిరి. " ప్రపంచము మరణంతో భయపడును. కాని ఒక విశ్వాసిని ప్రపంచము హతమార్చ దలచినప్పుడు అతడు ఏ మాత్రం భయపడడు. నేను ఇస్లాం స్వీకరించిన రోజుననే మరణించినానని అతడు అనును. బేధము ఏముండుననగా గతంలో నేను మృతినిగా నడిచేవాడిని, ఇప్పుడు మీరు నన్ను భూమిలో సమాధి చేయుదురు. ఇందులో నా కొరకు అంతగా ఏమియు తేడా కనిపించడం లేదు". (అల్ ఫజల్ మే23, 1943. సంపుటి 31, సంచిక 122, పుట 6) స్వచ్ఛమైన విశ్వాసి ఇలా ఉండును.

మరల వారోక ఉదాహరణను ఇట్లు నిచ్చిరి, " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా వినిపించేవారు. ఒక లోభితత్వం గల మహిళ ఒక వివాహ వేడుకలో పాల్గొనెను. కాని ఆమే వదిన ధానకర్ణులారు. ( వదిన మరదలు ఒక వివాహ వేడుకకు వెళ్ళిరి. మరదలు లోభితత్వం గలదైన, వదిన మాత్రం ధాన కర్ణురాలు , దాన కర్ణురాలు అనగా కానుకలు, బహుమానాలు ఇచ్చేది) ఆ మరదలు వివాహంలో ఒక రూపాయి కట్నం చదువించెను. కాని వదిన మాత్రం 20 రూపాయలను కట్నం చదువించినది. వివాహం నుండి తిరిగి వచ్చిన తదుపరి మరోకరు ఆ మరదలును నీవు వివాహంలో ఎంత కట్నం చదువించినావని అడుగెను. అందుకు ఆ మరదలు నేను వదిన కలిసి 21 రూపాయలు కట్నం చదువించినామని సమాధానం ఇచ్చెను. (ఆ ఉదాహరణను చందా చెల్లించే వారిపై ఉదహరిస్తు వారు (అ) ఇలా తెల్పిరి,) కొన్ని జమాఅత్‌లలో కొందరు చాలా ఉత్సాహంతో అధికంగా చందాలు చెల్లించెదరు. వారి స్వీయ చందాలను జమాఅత్ చందాలుగా పేర్కొనుచు తెలుపడం ఎలా ఉండుననగా ఆ లోభితత్వం గల మరదలు నేను వదిన కలసి 21 రూపాయలు కట్నం చదువించినట్లు ఉండును".

(అల్ ఫజల్ జూన్ 15, 1944. సంపుటి 32 సంచిక 138, పుట 4)

కాని కొందరు లోభితత్వం గల ధనవంతులు కూడ గలరు. జమాఅత్ మొత్తం చందాను తమ చందాగా చెప్పుకొందురు. ఒకవేళ తమ చందాలుగా తెలుపకున్నను మా జమాఅత్ నుండి మేము ఇంత చందాను చెల్లించినామని తెలుపుకొన్న కొన్ని ఉదాహరణలు కూడ గలవు. అసలు మన జమాఅత్‌లో అందరి కన్న అధికంగా వారే చందాలు ఇస్తున్నట్లు తెలుపుకొందురు. వాస్తవానికి ఆ చందాలో అధికులు పేదవారే ఉందురు. పేదవారు ఇచ్చిన విధముగా ధనవంతులు చందా ఇవ్వలేక పోవుచున్నారు.

ఒకమారు ఆటలలో పొరపాట్లు జరుగెను. ధర్మబద్దతను పాటించలేదు. జమాఅత్ నియమ నిబంధనలను ఉల్లంఘించిరి. ఈ విషయంపై హెచ్చరిస్తు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇలా తెల్పిరి, "చూడండి సరదాలు చేయడం, నవ్వించుకోవడం సహజమే. (తప్పు కాదు) హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ సరదాలు ఆడేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ సరదాగా ఉండేవారు. మేము కూడ సరదాగా ఉంటాము. మేము సరాదాగా ఉండమని చెప్పడం లేదు. మేము వందల సార్లు సరదాలు చేస్తుంటాము. కాని మేము మా భార్య, పిల్లలతో సరదాగా ఉంటాము. కాని ఇతరులను కించ పరుచే విధముగా మేము సరాదాలు చేయము. ఒకవేళ పొరపాటున కూడ ఇతరులను కించ పరుచే ఏదైన పధము మా నోటి నుండి వెలువడినచో మేము వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకుంటాము. మా నుండి తప్పు జరిగినదని మేము భావించుకొందుము. మీరు నిశ్చయంగా సరదాలు ఆడుకోండి కాని ఆటల రూపంలోనే ఆ సరదాలు ఉండవలెను. కాని ఆ సరదాలు సృతి మించినచో అవి సరైనవి కావు. అల్లాహ్ తాలాకు ఇచ్చె ప్రాధాన్యత అల్లాహ్ తాలాకు ఇవ్వుము. ఫుట్‌బాల్‌కు ఇచ్చె ప్రాధాన్యత ఫుట్‌బాల్‌కు ఇవ్వుము. కవులకు ఇచ్చె ప్రాధాన్యత కవులకు ఇవ్వుము. భవిష్యవాణులకు ఇచ్చె ప్రాధాన్యత భవిష్యవాణులకు ఇవ్వుము. (కొందరు వారి సరాదాల కోసం భవిష్యవాణులను ఉపయోగించుకొందురు) ఒకవేళ మీకు ఆట పాటల మీద శ్రద్ద యున్నచో, మీరు లాహోరుకు వెళ్ళండి, కవిత్వంలో పాల్గొనండి. ఒకవేళ మీరు లాహోరు వెళ్ళి అలా చేసినచో లాహొరు వారు అలా చేసినారని ప్రజలు చెప్పుకొందురు. అహ్మదీయులు చేసినారని వారు చెప్పుకోరు. కాని మీరు ఇక్కడ లాహొరులో చేసే దానిలో 10 వంతు చేసినను అహ్మదీయులు ఇలా చేసినారని ప్రజలు చెప్పుకొందురు. మొత్తానికి నేను మిమ్ము సరదాల నుండి అడ్డు కోవడం లేదు. కాని సరదాలలో జమాఅత్‌కు తలవంపు వచ్చునంత వరకు హద్దులు దాటకుము".

(అల్ ఫజల్ మార్చి 12, 1952 సంపుటి 6/40 సంచిక 42, పుట 4)

నేడు ఖాదియాన్‌లో, రబ్వాలోనే కాకుండ ప్రపంచమంతట జమాఅత్ ఆధ్వర్యంలో ఆటల పోటిలు జరుగుచున్నవి. అచట జమాఅత్ అపనిందకు గురి అయ్యే విధముగా మన ప్రవర్తన, సంభాషణలు ఉండకూడదు. చాలా జాగ్రతలు వహించాలి.

ఆటలు అయినను, విహారము అయినను కవి సమ్మేళనం అయినను వాటిలోని ఏ కార్యము కూడ జమాఅత్ ప్రతిష్ఠను భంగపరుచే విధముగా ఉండకూడదు. జమాఅత్ ప్రతిష్ఠను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. గుణపాఠములను నేర్పు, హితోపదేశములను బోధించు కొన్ని విషయాలను నేను మీ ముందు ప్రస్తావించినాను. వీటిని గుర్తుంచుకొనుచు వీటిని తప్పక ఆచరించవలెను.

✧✧✧

**విశ్వాస అంగీకారము, ఆచరణ, దుఆ ఆమోదించబడుటకు దుఆ**

رَبَّنَآ اٰمَنَّا بِمَآ اَنۡزَلۡتَ وَاتَّبَعۡنَا الرَّسُوۡلَ فَاكۡتُبۡنَا مَعَ الشّٰهِدِيۡنَ

"ఓ మా పోషకుడా! నీవు పంపిన దానిని (సందేశమును) మేము విశ్వసించితిమి. మేము ఈ ప్రకవ్తను అనుసరించితిమి. కనుక మమ్ములను సాక్షులలో వ్రాసుకొనుము. (అల్ మాయిదహ్:54)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజి రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబికులు: హైద్రాబాదాద్



*(8వ పుటలోని మిగతా భాగము)*
రక్షణ. అనగా అన్ని రకాల దుశ్చర్యల నుండి, చెడులనుండి రక్షింపబడడం. శాంతిని చేకూర్చుతు, వినయ విధేయతతో మసలుకొనుట. "సలామ్" అనునది అల్లాహ్ యొక్క లక్షణం. అనగా అల్లాహ్ ఉనికి శాంతి, సంతృప్తిలకు ఉత్పత్తి స్థానమని అర్థం. అంతేగాకా అల్లాహ్ లక్షణాలను అలవర్చుకోవాలని ముసల్మానులను ఆదేశించడమైనది. కావున అల్లాహ్ తాలాయే శాంతి, సౌఖ్యమునకు ఒక చెలమ అయినప్పుడు తమ సమాజంలో శాంతి సామరస్యములకు, సంరక్షణకు తోడ్పడవలసిన బాధ్యత ముస్లింలపై గలదు. అదియే గాకుండా మస్జిద్ యొక్క ప్రాథమిక లక్ష్యము ముసల్మానులను దైవారాధనకై ఒక చోట ఏకం చేయడం. నమాజ్‌ను అరభీ బాషలో "సల్వాత్" అందురు. అనగా ప్రేమా, ఆప్యాయత, ధయాశీలత. స్వచ్ఛమైన మనస్సుతో నమాజ్ సల్పే ఒక ముస్లిం ఇతరుల శ్రేయస్సు కోరును, విశాల దృక్పథంను కల్గి యుండును, ఇతరులపై ప్రేమను కురుపించును. అంతేగాకా అవలక్షణాల నుండి, చట్ట విరుద్ధ చర్యల నుండి, అన్ని రకాల చెడులనుండి దూరం ఉండుటకు ప్రయత్నించును. ఎన్ని కష్టాలు ఎదురైన వెనుకడుగు వేయకుండా విశ్వాసపు మార్గాన్ని అవలంభించుతు, తన శక్తి సామర్థ్యములన్నింటిని ప్రోగు చేసి సమాజ శ్రేయస్సుకు పాటుపడు వాడే ఒక స్వచ్ఛమైన భక్తుడు, అదియే అతని చిహ్నం. సంక్షిప్తంగా తెలపునది ఏమనగా ఒక సచ్ఛమైన విశ్వాసి ఎల్లప్పుడు తన సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడును. అదే విధముగా మానవ జాతి అంతటికి శాంతి, సౌభ్రాతత్వంను అందించునదే ఒక స్వచ్ఛమైన మస్జిద్.

ఇస్లాం యొక్క మరోక ప్రాథమిక సిద్ధాంతము ఏమిటనగా తమ పొరుగు వారి హక్కులను చెల్లంచవలెను, అత్యవసర సమయాలలో వారికి సహాయంను అందించవలెను, వారికి ఏదైన సేవ చేయవలసి వచ్చినచో చేయవలెను అని ముస్లింలకు ఆదేశించడమైనది. వాస్తవానికి "పొరుగు వారి హక్కులకై ఎంతగా ప్రేరేపించినారనగా బహుశా ఆస్థిలో కూడ వారికి భాగం ఉన్నదా అనే అనుమానంను కల్గిస్తున్నది" అని ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున తెల్పిరి.

అల్లాహ్ తాలా నిసా ఆధ్యాయపు 37వ సూక్తిలో మరల ఇలా తెల్పినాడు, " మీరు అల్లాహ్ తాలాను ఆరాధించుము. తల్లిదండ్రులతో గౌరవంగా ప్రవర్తించుము. అదే విధముగా బంధువులతో, పేదవారితో, నిస్సహాయులతో, పొరుగు వారితో, అపరిచ పొరుగు వారితో, చుట్టు ప్రక్కల నివసించు వారితో, ప్రాయాణికులతో, బానిసలతో సత్ప్రవర్తనతో నడుచుకొనుము. గర్వంను ప్రదర్శించు వారిని అల్లాహ్ ఇష్టపడడు."

మనము ఈ సూక్తిని పఠిస్తు, అవగాహాన చేసుకున్నచో ఇస్లాం మానవ జాతి హక్కులను నెరవేర్చవలెనని ఎంతగా శ్రద్ధ చూపుతున్నదో మనకు తెలియును. ఈ సూక్తిలో అల్లాహ్ తాలా అల్లాహ్ హక్కులను, అతని భక్తుల హక్కులను పరస్పరం చెల్లించుకొనుటకు ఆదేశించెను. ఈ సూక్తి ద్వారా తెలియు మరో విషయం ఏమిటనగా తమ తల్లిదండ్రులను, కుటుంభీకులను, మిత్రుల నుండి పేదవారి వరకు నిస్సహాయులకు ,అనాధలకు. సమాజంలో ఉన్న పేదవారందరి వరకు, మానవులందరి పట్ల వారు ఏ జాతికి చెందిన వారైన, ఏ ప్రాంతానికి చెందిన వారైనవారందరికి సేవలందించడం ముసల్మానుల భాధ్యత. నేను ముందే తెల్పినట్లు పొరుగు వారికి సహాయ పడడం ముసల్మానుల బాధ్యత, ఇస్లాం బోధనల ప్రకారం పొరుగు వారి విస్తరణ చాలా అధికంగా ఉండెను. పొరుగు అనగా కేవలం మీ గృహమునకు సమీపంలో ఉన్నవారే అని అర్థం కాదు. మీతో పని చేయు వారితో ప్రారంభించి మీతో ప్రయాణం చేయువారి వరకు అందరు మీ పొరుగు వారే. ఇస్లాం దృష్టిలో ప్రేమకు హద్దులు లేవు. అట్టి పరిస్థితులలో ఒక స్వచ్ఛమైన ముస్లిం ఇతరులకు నష్ఠమును ఎలా కలుగజేయునని భావించెదరు. లేదా సమాజంలో విద్రోహ, విరోద చర్యలకు పూనుకొనని ఎలా ఆలోచించగలరు. వాస్తవానికి ఇది సాధ్యము కాదు. ఎందుకనగా ఒక వ్యక్తి ఇతరుల హక్కులను పూర్తిగా నెరవేర్చినప్పుడే స్వచ్ఛమైన ముసల్మానుగా గుర్తింపబడును.

నేటి పరిస్థితులను బట్టి మీలో కొందరు ప్రత్యేకించి మస్జిద్‌కు సమీపంలో గల వారు ఈ మస్జిద్ నిర్మాణం వలన చాలా వరకు భయ భ్రాంతులకు గురి అవుతున్నారని నిశ్చయముగా అర్థమవుచున్నది. ఏ విషయమును గూర్చి మనకు తెలియదో దాని వలన భయాందోళనలు ఏర్పడడం సహజం. అందువలనే ఈ మస్జిద్ ప్రారంభోత్సవంతో ఈ ప్రాంతంలో శాంతి కనుమరుగవునని ఆంధోళన చెందుతున్నారు. కాని నేను నాకు తెలిసిన ఇస్లాం ప్రాథమిక సూత్రాల అధారంగా నేను ఆచరిస్తూనే మీకు తెలుపునది ఏమనగా ఈ మస్జిద్ శాంతికి నిలయంగా నిలుచును. దేవుని అనుగ్రహంతో దీని పొరుగు వారు శాంతి, సామరస్యమునే పొందురని నేను మీకు నిశ్చయముగా తెలుపుచున్నాను. ఇన్షా అల్లాహ్, ఈ ప్రాంతములో నివసించే అహ్మదీయ ముస్లింలు ప్రేమానురాగాలతో, శాంతి సామరస్యముతో జీవితమును గడుపుటను మీరే తిలకించెదరు. గతం కన్న అధికంగా తమ పొరుగు వారికి సేవలు చేయుదురు. ఎందుకనగా ఇలా ఆచరించవలెనని వారి ధర్మము వారి నుండి ఆశిస్తున్నది.

ఈ అంధమైన, ఉన్నతమైన బోధనలను అహ్మదీయ్యా ముస్లిం జమాఅత్ కేవలం ప్రచారం మాత్రమే చేయకుండా ప్రపంచ నలు మూలలో ఆచరణాత్మక ఉదాహరణను కూడ నిలిపినది. మేము ప్రపంచములో వేల సంఖ్యలో మస్జిద్‌లను నిర్మించినాము. ప్రజలు మా జమాఅత్ గూర్చి తెలుసుకోవడం ప్రారంభించగానే వారిలో గల భయాందోళనులు దూరం అవడంను మేము చూస్తున్నాము. ఆ తదుపరి వారు వారి సమాజంలో ఒకరిగా మమ్ము భావించి మాకు స్వాగతాలు పలుకెదరు. మమ్ము గౌరవించడం ప్రారంభిస్తారు. నేను తెల్పినట్లు మీలో ఉన్న ఈ భయాందోళనలు అతి త్వరలో తొలిగిపోవును. ఈ మస్జిద్ నుండి నలు దిక్కులకు వెలువడు శాంతి సందేశము దీని పొరుగు వారికి నేత్రానంధమును నిచ్చును. అహ్మదీయ్యా ముస్లిం జమాఅత్ వారు కేవలం వారి ప్రచారం చేసుకుంటు కేవలం మస్జిద్‌లనే నిర్మిస్తున్నారనే భావన కాకుండా ఆపదలో ఉన్న వారిని ఆధరిస్తున్నారని ప్రాంతీయ ప్రజలు గుర్తించెదరు. నమ్మకంను వీడిన వారికి కూడ నమ్మకంను కల్గించును. మేము మస్జిద్‌ల ద్వార సమాజంలోని పేదవారికి, నిస్సహాయులకు భవిష్యత్తును అందించుటకు ప్రయత్నిస్తాము. ఈ ప్రయత్నాల ఫలతముగానే అహ్మదీయ్యా ముస్లిం జమాఅత్ ప్రపంచములోని సుదూర ప్రాంతాలలో కూడ అనేక పాఠశాలలను, వైద్యశాలలను నిర్మిస్తున్నది. ప్రపంచములో గుర్తింపు లేని తెగల, జాతుల వారికి బేదభావాలు లేకుండా విద్యా, ఆరోగ్య సౌకర్యాలను సమకూర్చుతుంది. ఎలాంటి సహాయం అందక నిరాశ, నిస్పృహ చెందిన వారికి బోర్లు వేసి త్రాగు నీటి వసతులు కల్పించి వారిని ఆదుకోవడం జరుగుతుంది. పశ్చిమ దేశాలలో ఉన్న మనము ఇక్కడ ప్రతి చోట పంపుల ద్వార వస్తున్న స్వచ్ఛమైన త్రాగునీటి విలువ తెలియడం లేదు. కాని ఆఫ్రిక దేశాలలో సూదూర గ్రామాలను సందర్శించినచో చిన్న చిన్న బాలబాలికలు ఎన్నో మైళ్ళ దూరం కాలి నడకన వెళ్ళి తమ తలలపై మంచి నీటి కుండలను మోస్తు తమ గృహాలకు వచ్చె సన్నివేశాలను మనము చూసినచో మనకు త్రాగునీటి లాంటి దైవఅనుగ్రహపు విలువ తెలుస్తుంది. ఏ త్రాగు నీటి కోసం వారు ఇంతగా కష్టపడుచున్నారో కనీసం ఆ త్రాగునీరైన స్వచ్ఛమైనదైనచో ఎంతో భాగుండును. కాని చాలా రోజుల నుండి నిలిచి ఉన్నందున దుర్వాసన, దుర్గంధతో కూడిన ఆ నీటినే జీవితంను కొనసాగించుటకు వారు త్రాగుతు అనారోగ్యమునకు గురిఅవుచున్నారు. అందుకే అహ్మదీయ్యా ముస్లిం జమాఅత్ తమ ధార్మిక బోధనల వలన ఇలా దీన స్థితిలో ఉన్న వారికి చేయుతనిస్తు, సహాయమును చేకూర్చుతు వారికి మౌలిక సదుపాయాలు అందించుటకు ఎల్లవేళల కృషి చేస్తున్నది. వారు ఏ ధర్మము వారు, వారు విశ్వాసాలు, వారి పూర్వపరాలు ఏమిటని చూడకుండానే మేము వారికి మనస్ఫూర్తిగా సేవలందిస్తున్నాము. మేము మస్జిద్ నిర్మాణం చేపట్టిన ప్రతిచోట ఆయా ప్రాంతాల ప్రజలకు జీవనాధారంను కల్పించుటకు ప్రయత్నిస్తున్నాము. దైవానుగ్రహముతో ఈ మస్జిద్ ద్వారా ఎల్లప్పుడు ప్రేమానురాగాలు, శాంతి సామరస్యతలు నెలకొల్పెదమని నేను మరొకసారి ఈ పట్టణ ప్రజలకు, స్వీడిష్ ప్రజలందికి నమ్మకాన్ని కల్గిస్తున్నాను.

ఇచట నివసించే అహ్మదీయులకు కూడ నేను వారి బాధ్యతలను మరోసారి గుర్తు చేస్తు వాటిని అధికం చేయుచున్నాను. పరస్పరం ప్రేయానురాగాలను పెంచుకునే ప్రతిచోట ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను అనుసరిస్తు ఒక స్వచ్ఛమైన ప్రతినిధిగా నిలువలెను. ఇస్లాంను గూర్చి భయాందోళనలు కల్గే వారి హృదయాల నుండి వారి భయాందోళనలను మీ సత్ప్రవర్తన ద్వారా తొలిగించవలసిన బాధ్యత ప్రతి అహ్మదీయునిపై గలదు. నా సూచనల మేరకు అహ్మదీయులందరు నడుచుకొందరని, ఇస్లాం దేనికి ప్రాతినిద్యం వహిస్తున్నదో నిరూపించెదరనే ప్రగాడ విశ్వాసం నాకు కలదు.

ప్రపంచములో చాలా సమస్యలు గలవు, విద్రోహాలు, విరోదాలు ప్రపంచపు నలు మూలలో వ్యాపించాయి. ఇందుకు పరిష్కారం ఒక ఉన్నతమైన ఆశయం కోసం తమ స్వార్ధ ప్రయోజనాలను బలి ఇవ్వక తప్పదు. తీక్షమైన విభేధాలను దూరం చేయుటకు ప్రయత్నస్తు, ఎవరి వలన నష్టము వాటిల్లుతుందో వారిలో ప్రేమానురాగం, ఐక్యతభావంను ఏర్పర్చాలి. నేడు ప్రపంచము ఎదుర్కొంటున్న సమస్యలు సాధారణమైనవి కావు. ఎన్నో దేశాలు వారికి తెలియకుండానే ప్రపంచ యుద్ధములో భాగస్వాములైనవి. ఈ దుర్బర స్థితికి, ఈ అల్లకల్లోల పరిస్థితులకు కారణం కొన్ని ముస్లింలు దేశాలు కావడం చాలా దురదుష్ఠకరమైన విషయం. ఆయా దేశల ప్రభుత్వాలు ప్రజల హక్కులను చెల్లించుటలో విఫలమైనాయి. అందుకు ఫలితముగా కొన్ని హింసాత్మక సంస్థలు, ఉగ్రవాద సంస్థలు వెలిసి ప్రభుత్వాలపై ప్రతికార చర్యలకు పూనుకోగా ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థ పూర్వం కన్న దీన స్థాయికి చేరుకున్నది. నేటి ప్రాపంచిక కుటుంభములో ప్రతి జాతి, ప్రతి ధర్మము పరస్పరం ఒకదానిపై మరొకటి ఆదారపడి యున్నవి. ముసల్మాను దేశాల సమస్యలు గతంలోనే అధికంగా ఉండేవి. అరభ్ దేశాలలోన యుద్ధ వాతవారణం వలన మనము నివసిస్తున్న ఈ పశ్చిమ దేశాలలో కూడ అనిశ్చితిని, అపనమ్మకంను, పరస్పరం విభేధాలలో హెచ్చించడంను వీక్షిస్తున్నాము. కొన్ని ఉగ్రవాద సంస్థలు యూరప్‌లో కూడ ప్రవేశించాయి. వారి సభ్యులు ఈ దేశాలలో ఉంటు, ఈ దేశ శాంతి భద్రతలకు భంగంను కల్గిస్తున్నారు. వీరు చేస్తున్న దానికి ఇస్లాం బోధనలకు ఏ మాత్రం సంబంధం లేదు. కావున ఈ విద్రోహ చర్యలకు పాల్పడుతు మనలో విభేధాలు సృష్ఠించుటకు ప్రయత్నించు వారిని ఎదుర్కొనుటకు శాంతిని ఆశించే మనమందరము ఏకం కావలెను. ప్రపంచ శాంతి కొరకు మనము అన్ని విధాలుగా ప్రయత్నాలు కొనసాగించవలెను. తద్వార మనము మన సంతానమును ఈ దుర్భర పరిస్థితులతో నిండిన ఈ ప్రపంచములో వదిలి వెల్లకుండా వారికి ఒక ఉన్నతమైన జీవితమును ప్రసాధించు శాంతి, సామరస్యపు వాతవరణను కల్పించిన వారమగుదుము. మానవులందరు తమ సృష్ఠి కర్తను గుర్తించి, అల్లాహ్, అతని దాసుల హక్కులను నెరవేర్చినప్పుడే ఇది సాధ్యమవుతుంది. అల్లాహ్ తాలా మనందరికి ఇందుకు తగిన శక్తియుక్తులను ప్రసాధించును గాకా! (ఆమీన్)

ఈ పదాలతోనే నేను మరొక సారి ఇచటకు విచ్చేసిన అతిథులందరికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. అల్లాహ్ తాలా మీ అందరిపై అతని అనుగ్రహములను కురిపించును గాకా! కృతజ్ఞతలు..

ఈ ప్రసంగం తదుపరి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ దు:ఆ చేయించిరి. ప్రతి ఒక్కరు తమ తమ ధార్మిక విధానంతో దు:ఆలో పాల్గొనిరి.

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 11 Aug 2016 Issue No.23

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

**అహ్మదీయ్యా ముస్లిం జమాఅత్ ఎప్పుడైన, ఎక్కడైన మస్జిద్ నిర్మాణం చేపట్టినచో ఆ మస్జిద్ శాంతికి నిలయం అవుతుంది. అచట కేవలం పవిత్ర ఖుర్ఆన్ యొక్క శ్రేష్ఠమైన బోధనల వెలుగులో ప్రజలు అల్లాహ్ తాలాను ఆరాధించుటకు ఏకమగును. అందుకే శాంతి ప్రియులందరికి, దైవాన్ని ఆరాధించు వారికై, శాంతి, సామరస్యంతో ఐఖ్యతకు తోడ్పడువారికై మా మస్జిద్ ద్వారములు ఎల్లప్పుడు తెరచుకొని యుండుననే విషయమును మీరు సదా గుర్తుంచుకోవాలి.**

**(మస్జిద్ మహమూద్ మాల్మొ (స్వీడన్) ప్రారంభోత్సవంలో మే 14, 2016 హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ బినస్రిహిల్ అజీజ్ గారు ఇచ్చిన ప్రసంగం)**

తవూజ్, తస్మి య పరనాంతరం హుజూర్ అన్వర్ అయ్యదహు అల్లాహ్ తాలా బెనస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించిరి. గౌరవ అతిథులారా! అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు. మీ అందరిపై అల్లాహ్ యొక్క శాంతి, కరుణ, అనుగ్రహములు వర్షించును గాకా!. ముందుగా నేను మాల్మొ మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమపు ఆహ్వానాన్ని స్వీకరించి విచ్చేసిన అతిథులందరికి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుచున్నాను. మీలో అనేకులకు అహ్మదీయ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చిన పరిచయం లేదు. అయినను ఈ ఇస్లామీ వేడుకలో పాల్గొనుట మీరు విశాల హృదయులని, మీలో మత సామరస్యం గలదని తెలియుచున్నది. అందులకు నేను మరొకసారి మీ అందరికి మా ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ వేడుకలో పాల్గొనిన మీలోని కొందరి హృదయాలలో ఈ మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమము వలన కొన్ని భయాందోళనలు కల్గుతున్నాయని నేను నిశ్చయముగా తెలుపుచున్నాను. అంతేగాకా ఈ మస్జిద్ వలన మీలో కొన్ని అనుమానాలు కూడ కల్గువచ్చును. ముస్లింలతో ఏ మాత్రం పరిచయం లేకపోవడం వలన లేదా నామ మాత్రపు పరిచయాల వలన ప్రత్యేకించి యూరప్ లేదా అభివృద్ధి చెందిన దేశాలలో మస్జిద్‌లను నిర్మించ కూడదని అధికులు భావిస్తుంటారు. ఈ మస్జిద్‌ల వలన వారి ధర్మ పతిష్ఠతకు నష్టము వాటిల్లునని మరియు శత్రుత్వం అధికమవునని కూడ భావించెదరు.

చాలా విచారకరమైన అంశం ఏమనగా, ఇలాంటి ఆలోచనలు కల్గిన వారి భావాలు గతంలో భంగపడి ఉండవచ్చును. ఎందుకనగా నామ మాత్రపు ముసల్మానులు మస్జిద్‌లను వారి పాపపు పనుల కొరకు వినియోగించు కొంటున్నారు. ఇలాంటి వారే ఉగ్రవాదులను, హింసవాదులను ప్రేరేపించుతున్నారు. కాని మా మస్జిద్‌ల వలన మీరు ఎలాంటి భయాంధోళనలు చెందనవసరం లేదని ఈ వేడుకకు విచ్చేసిన అతిథులందరికి, పట్టణ ప్రియులకు విశ్వాసాన్ని కల్గించుచున్నాను. స్వచ్ఛమైన ముస్లింలు ఒకవేళ సదుద్దేశముతో మస్జిద్‌లను నిర్మించినచో వాటి ద్వారా సమాజంలో ద్వేషం, అసూయ పెరుగుటకు బదులు కేవలం శాంతిని, ప్రేమను, సోధర భావంను మాత్రమే పెంపొందించును. వాస్తవము ఏమనగా, ఒకవేళ ఏవరైన ఒకరు ఒక స్వచ్ఛమైన ముస్లింను కలిసినచో అతని నుండి కేవలం శాంతియే చేకూరలని, అదే విధముగా మరొకరు మస్జిద్‌లో ప్రవేశించినచో అతనికి సంతృప్తి, మనశాంతి లభించాలి. కాని అందుకు భిన్నంగా ఇచట ఫలితములు బహిర్గత మగుచున్నచో ఆయా మస్జిద్‌లను నిర్వహించేవారు స్వచ్ఛమైన ముస్లింలు కాదని, వారికి స్వచ్ఛమైన ఇస్లామియ బోధనలు ఏమియు తెలియవని అర్థం. లేదా ఆయా మస్జిద్‌లను సదుద్దేశంతో నిర్మించలేదని లేక మస్జిద్ యొక్క లక్ష్యము పూర్తి గావించుటకు దానిని నిర్మించలేదని అర్థం. ఇలా విధ్వేషాలను వ్యాపింపజేయు మస్జిద్‌లకు ఇస్లాంలో చోటు లేదు. హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక మస్జిద్‌ను కూల్చివేయమని ఆదేశించిన ఒక సంఘటణ పవిత్ర ఖుర్ఆన్‌లో వివరంగా గలదు. ఎందుకనగా ఆ మస్జిద్‌ను శాంతి, సామరస్యాలను వ్యాపింప జేయుటకు నిర్మించకుండా, కేవలం విద్వేషాలు, విరోదాలు పెంచిపోషించుటకే నిర్మించబడినది. ఆ మస్జిద్‌ను నిర్మించిన వారు దాంభికులు. వారు ఆ మస్జిద్ ద్వారా ముసల్మానులలో పరస్పరం మరియు ముస్లింలకు, ముస్లిమేతరులకు మద్య వివాదాలు సృష్టించుటకు నిర్మించిరి. చెడు ఉద్దేశంతో నిర్మించిన మస్జిద్‌లను కూల్చివేయవడం సమంజసమేనని పవిత్ర ఖుర్ఆన్ కూడ తెలుపుచున్నది.


అహ్మదీయ్యా జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మది ఖాదియాని గారిని పవిత్ర ఖుర్ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణిల ప్రకారమే అల్లాహ్ తాలా అవతరింప జేసనాడని మరియు వారు ఒక సంస్కర్తయని అహ్మదీయ ముస్లింలమైన మేము విశ్వాసించుతాము. అంతేగాకా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు స్వయంగా వారిని ఈ కాలపు వాగ్దాత మసీహ్, మహ్దిగా అనగా మార్గదర్శకుడని పేర్కొనిరి. వారు (అ) రెండు లక్ష్యాలను నెరవేర్చుటకు అవతరించినారని మా విశ్వాసం. ప్రథమముది, మానవులందరిని అల్లాహ్ తాలా భక్తులుగా తీర్చిదిద్దడం. రెండవది మానవులందరు పరస్పరం తమ హక్కులను నెరవేర్చుకొనునట్లు వారిని సంస్కరించడం. అంతేగాకా వారు(అ) ప్రపంచమంతటికి శాంతిదూతగా అవతరింపబడిరి. అందువలనే వారిని విశ్వసించి, అనుసరించు వారు సమాజంలో ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను పునరుద్ధరింపజేయుటకు ఎల్లవేళల కృషి చేయుచున్నారు. మేము పై అంశాలను ఆచరిస్తు, ఇతరులను ఆచరింపజేయుటకు ప్రచారం చేస్తున్నట్లు అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ యొక్క 127 సం॥ రాల చరిత్ర కూడ ప్రత్యక్ష సాక్ష్యము నిస్తున్నది. ప్రేమ, ఆప్యాత, సహన శీలతయే మా సందేశం. మాకు ఎలాంటి ప్రాపంచిక, రాజకీయ లక్ష్యాలు లేవు. ఆధ్యాత్మిక ప్రగతియే మా ప్రథమ కర్తవ్యం. మేము కేవలం అల్లాహ్ తాలా ప్రీతినే కోరుకుంటున్నాము. మానవ జాతి కష్ట,దు:ఖాల నిర్మూలననే మేము ఆశిస్తున్నాము.

నేటి కాలంలో ఇస్లాంకు వ్యతిరేకంగా అనేకులు వివిధ సంభాషణలు చేయుచు, విచ్చిల విడిగా వ్రాతలు వ్రాస్తున్నారు. ఇస్లాంను ధర్మమును నిర్బంధ, ఉగ్రవాద ధర్మముగానే చిత్రికరించుచున్నారు. కాని మేము ఇస్లాం ధర్మమును ఇంత భయానికంగా చిత్రకరించుటను ఖండిస్తున్నాము. కొందరు నామ మాత్రపు ముసల్మానుల దుశ్చర్యల వలన ఇస్లాంపై ఇలా తప్పుడు కథనాలు వ్రాయుటకు ఇస్లాం వ్యతిరేకులకు ఒక అవకాశం లభించినది. ఇది కూడ చాలా దురదృష్టకరం. ఏది ఏమైనప్పటికి నేను ఒక అహ్మదీయ ముస్లింను అయినందున పరిస్థితులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించగా నేను ఆవేధన చెందు ఫలితము వెలువడకుండా కేవలం ఈ పరిస్థితులన్నియు ఇస్లాం సత్యతకు ఒక నిదర్శనంగా నిలిచాయని గ్రహించితిని. ఈ ఫలితముతో నా విశ్వాసం మిక్కిలి పటిష్టమైనది. ఎందుకనగా 1400 సం॥రాల పూర్వమే ఇస్లాం స్థాపకుడు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా భవిష్యవాణి చేసిరి. " సమయం గడిచిన కొలది ఇస్లాం బోధనలు పరివర్తనం చెందును. ఇస్లాం యొక్క వాస్తవ బోధనలు మెళ్ళ మెళ్ళగా కనుమరుగవును". వారు (స) మరల ఇట్లు తెల్పిరి, " ఆ ఆధ్యాత్మిక అంధాకారములో ఇస్లాం వాస్తవ బోధనలను మరల పునరుద్ధరించుటకు అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్‌ను అవతరింపజేయును". మా జమాఅత్ స్థాపకులనే మేము మసీహ్ మౌవూద్‌గా విశ్వసించెదమని నేను ప్రసంగం ముందునే తెలియపర్చినాను. వారు (అ) ఆధ్యాత్మిక తేజస్సుతో ఇస్లాం యొక్క చిరకాల, ఘనత గల బోధనలను ఒక శాశ్వత తెజస్సుతో కాంతింపజేసిరి. అంతేగాకా ఇస్లాం యొక్క సత్యమైన బోధనల ఆధారముగానే వారు (అ) మస్జిద్‌ల ప్రాముఖ్యతలను వివరించిరి.

అహ్మదీయ్యా ముస్లిం జమాఅత్ ఎప్పుడైన, ఎక్కడైన మస్జిద్ నిర్మాణం చేపట్టినచో ఆ మస్జిద్ శాంతికి నిలయం అవుతుంది. అచట కేవలం పవిత్ర ఖుర్ఆన్ యొక్క శ్రేష్ఠమైన బోధనల వెలుగులో ప్రజలు అల్లాహ్ తాలాను ఆరాధించుటకు ఏకమగును. అందుకే శాంతి ప్రియులందరికి, దైవాన్ని ఆరాధించు వారికై, శాంతి, సామరస్యంతో ఐఖ్యతకు తోడ్పడువారికై మా మస్జిద్ ద్వారములు ఎల్లప్పుడు తెరచుకొని యుండుననే విషయమును మీరు సదా గుర్తుంచుకోవాలి. ప్రస్తుతం ఈ మస్జిద్ నిర్మాణం పూర్తిగావించబడినది. ఈ మస్జిద్‌కు "మస్జిద్-ఏ-మహమూద్" అని నామకరణం కూడ చేయడమైనది. అనగా స్తోత్రములకు అర్హత గల మస్జిద్ అని అర్థం. అందువలన స్థానిక జమాఅత్ సభ్యుల ప్రథమ కర్తవ్యం ఏమనగా, ఇస్లాం యొక్క స్వచ్ఛమైన, శాంతియుత బోధనలకు ప్రతీకగా జీవితమంతయు నిలువవలెను. అల్లాహ్‌ను ఆరాధించవలననే ఉద్దేశముతో ప్రతిరోజు మస్జిద్‌లో ప్రవేశించేవారికి, వారుంటున్న సమాజానికి కూడ సేవలు అందించాలనే దృఢ సంకల్పం, హృదయ కాంక్ష ఉండవలెను. వారి పొరుగు వారికి శాంతి, శ్రేయస్సు, కరుణా కల్గునట్లు వారి నడవడికలు ఉండవలెను.

ఇస్లాం శాంతి యుతమైన ధర్మము. ఇది సత్యం. అందువలనే పవిత్ర ఖుర్ఆన్‌లోని యూసుప్ అధ్యాయపు 26 సూక్తిలో "శాంతిని చేకూర్చు గృహమువైపునకు అల్లాహ్ మిమ్ము ఆహ్వానిస్తున్నాడని" అల్లాహ్ తెలుపెను. శాంతి అనే అర్థం కొరకు అరభి భాషలో "సలామ్" అనే పదమును వాడుదురు. ఈ పదానికి ఎన్నో అర్థాలు, భావాలు గలవు. అందులో రెండు అర్థాలు శాంతి,

(మిగతా భాగము 7వ పుటలో చూడగలరు)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్నికంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz